విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 14, సెప్టెంబరు -2024 4 పేజీలు

ఎస్ఈఐఎల్ ఎనర్జీకి సిఐఐ జాతీయ అవార్డు

విశాలాంధ్ర-ముత్తుకూరు : భారతదేశంలో అతిపెద్ద ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ (ఐపిపి)లో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ (సెయిల్ ఎనర్జీ ఇండియాలిమిటెడ్) భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) నుండి ప్రతిష్టాత్మకమైన నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మెనెజ్మెంట్ 2024 అవార్డుకు ఎంపికైనట్టు శుక్రవారం ప్రకటించింది. ఎస్.ఈ.ఐ.ఎల్. ప్రాజెక్ట్ ఒకటికి ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫిషియెంట్ యూనిట్‌గా విశిష్ట గుర్తింపు లభించింది. ఈ అవార్డును గెలుచుకోవడం ఇంధన రంగంలో సెయిల్ నాయకత్వ దక్షత విద్యుత్ ఉత్పత్తి, వినియోగ యజమాన్యంలో శ్రేష్ఠత, అంకితభావానికి నిదర్శనం. హైదరాబాద్‌లో జరిగిన 25వ నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మెనెజ్మెంట్ 2024 వేడుక లో కంపెనీ ప్రతినిధులు జె వి ఎల్ హెచ్ నాగేశ్వర్ రావు, హెడ్ -ఆపరేషన్స్ సపోర్ట్ అండ్ పెర్ఫార్మెన్స్ మానిటరింగ్, శ్రీరామచంద్ర మూర్తి భువనగిరి, డీజీఎంఇంజనీరింగ్, నారాయణ బొడ్డు, ఏ జి ఎం. అసిస్టెంట్ పర్ఫార్మెన్స్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కంపనీ సీఈవో రాఘవ్ త్రివేది మాట్లా డుతూ... తమ

2

ఆస్తి కోసం అల్లుడి ఘాతుకం

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం జనతా పేటకు చెందిన బంగారు నగల వ్యాపారి మద్దసాని ప్రకాశం తనయుడు యశ్వంత్ (26) హత్యకు గురయ్యాడు. హైదరాబాదు నగరంలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో తన బావకు చెందిన పీజీ హాస్టల్లోనే ఇతను హత్యకు గురయ్యాడు. అయితే దీనిని ఆత్మహత్యగా బావ శ్రీకాంత్ అందరికీ నమ్మబలికాడు. మృతదేహంపై గాయాలు ఉండడంతో అందరికీ అనుమానాలు వచ్చాయి. ఇంజనీరింగ్ చదివి కొన్నాళ్లపాటు ఓ ఉద్యోగం చేసిన తర్వాత ఖాళీగా ఉన్న యశ్వంతును తన పీజీలో ఉద్యోగ నిమిత్తం చేర్చుకున్న అల్లుడు శ్రీకాంత్ అతని హతమారిస్తే అత్తమామల ఆస్తి మొత్తం కాజేయవచ్చని ఇలా దుష్టపన్నాగానికి పాల్పడ్డాడు. కావలిలో బంగారు దుకాణంతో 30 కోట్ల వరకు ఆస్తిపాస్తులు సంపాదించిన మద్దసాని ప్రకాశం స్థానికంగా అందరికీ సుపరిచితుడు. సింహాద్రి బంగారు నగల దుకాణం పేరిట ఆర్థికంగా బాగానే సంపాదించుకున్నాడు. ఈ క్రమంలో తన కుమార్తెను కొండాపురం మండలం సత్యవేడు అగ్రహారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఇచ్చి పెళ్లి చేశారు. కొన్నాళ్లపాటు బాగానే కాపురం చేసిన అతను గత కొన్ని నెలలుగా క్రికెట్ బెట్టింగ్స్‌లో తీవ్రంగా నష్టపోయాడు ఐదు కోట్ల రూపాయల వరకు అప్పుల వారికి చెల్లించాల్సి ఉందని సమాచారం. అలా అప్పుల పాలైన అతను హతమారిస్తే వారి వద్ద ఉన్న రూ ముపై కోట్ల వరకు చేసుకోవచ్చని అతను ఈ నేరవదంతానికి పాల్పడ్డాడు.. అయితే మృతదేహంపై గాయాలు ఉండడంతో అంత్యక్రియల సందర్భంలో అనుమానాలు వచ్చి తల్లిదండ్రులు పీజీ వద్దకు చేరుకొని సీసీ కెమెరాలు పరిశీలించేందుకు ప్రయత్నించారు అప్పటికే డిలీట్ చేయడం... ఎదురుగా ఉన్న మరో దుకాణదారుడు వద్ద సీసీ ఫుటేజ్ను కూడా డిలీట్ చేయడంతో అనుమానాలను మరింత పెరిగాయి దీంతో

హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఆశ్రయించి ఫిర్యాదు చేశారు కడప జిల్లాకు చెందిన సుఫారీ గ్యాంగ్ తో ఈ హత్యకు పాల్పడినట్లు తెలియ వచ్చింది సుఫారీ గ్యాంగ్ ప్రతినిధులు కొత్తగా వృత్తులకు వచ్చామని హత్య జరిగేటప్పుడు తమకు సైతం ఎంతో బాధ కలిగించిందని వాపోయారు

17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీసేవ కార్యక్రమం- కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : స్వచ్ఛత హీసేవకార్యక్రమాన్ని ఈనెల17నుండి అక్టోబర్2వ తేదీ వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కలెక్టర్లను ఆదేశించారు.అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా అమలు చేయడం జరుగు తుందన్నారు. ఈనెల17వతేదీ నుండిఅక్టోబర్ 3వ తేదీ వరకుగ్రామాల్లో పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో స్వచ్ఛత హిసేవకార్య్ర కమంపై ర్యాలీలు,సదస్సులు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను గ్రామస్థాయిలో భాగస్వాములుగా చేయాలన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు,కార్మికులకు అక్టోబర్ 2 సత్కారాలు చేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో మురుగు కాలువలు శుభ్రం చేయాలన్నారు. గ్రామపంచాయతీలో వ్యర్థ పదార్థాలను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. త్రాగునీటి చెరువులను, త్రాగునీటి పథకాలను శుభ్రపరిచే కార్యక్రమాలను చేపట్టాలని ఆయన చెప్పారు. అలాగే స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా బహిరంగ ప్రదేశాలలో ప్రభుత్వ కార్యాలయాలల్లో, జాతీయ రహదారులు ,రైల్వే స్టేషన్, బస్టాండ్ ల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నెల్లూరు కలెక్టరేట్నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జిల్లా పరిషత్ సీఇఓ కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌లో సమయపాలన ఏమిటో అక్కడ బలాదూర్..!

11 గంటలైనా విధులకు హాజరు కానీ సిబ్బంది..?

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని ఐసిడిఎస్ కార్యాలయం సిబ్బంది కార్యాలయానికి సమయపాలన పాటించడం లేదు 10 గంటలకు రావాల్సిన సిబ్బంది 11 గంటలైనా ప్రధాన గేటు తెలుసుకోకపోగా తీరిక గావచ్చిన ఒకరిద్దరూ మమ్మల్ని ఎవరు ఏమి చేయరులే మమ్మల్ని ఆపేదెవరు మా ఇష్టానుసారంగా మేము వస్తామనే విధంగా మారారు. శుక్రవారం నాడు ఐసిడిఎస్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ 11.20 నిమిషాల వరకు కార్యాలయం రాకపోగా సాయంత్రం నాలుగు గంటల సమయం నుంచే తమ సీట్లు అందుబాటులో లేరు ఈ విషయమై ఐసిడిఎస్ నెల్లూరు పిడిని వివరణ కోరెందుకు ప్రయత్నించగా వీసీలో ఉన్నాను. మార్నింగ్ నుంచి అతను అందుబాటులో లేరంటే ఒకవేళ సెలవు పెట్టి ఉన్నారేమో సిడిపిఓను సంప్రదించమని తెలిపారు. ఈ విషయమై సిడిపిఓ వివరణ కోరగా ఉదయం మాత్రం కొంచెం లేటుగా వస్తానని పర్మిషన్ తీసుకున్నారు సాయంత్రం సంగతి నాకు తెలియదు అని వివరణ ఇచ్చారు ఈ విధంగా కార్యాలయ నిర్వహణకులే సమయపాలన పాటించకపోతే అధికారులే సమయానికి రాకపోతే ఇక మండలంలోని ఐసిడిఎస్ పరిస్థితి ఎలా ఉందో స్పష్టంగా చెప్పవలసిన అవసరం లేదు ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టకపోతే సిబ్బంది ఇష్టారాజ్యంగా ప్రవర్తించి ఇప్పటికే మామూళ్లకు కేంద్ర బిందువుగా మారిన ఐసిడిఎస్ కార్యాలయాన్ని భ్రష్టు పట్టించేలా ఉన్నారు అని పలువురు గుసగుసలాడుతున్నారు

యల్లాయపాలెం నుంచి నెల్లూరుకు

ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : యల్లాయపాలెంప్రజలునూతన బస్సుసర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలనికోవూరునియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శుక్రవారం కొడవలూరు మండలం యల్లాయపాలెం గ్రామ ప్రజల సదుపాయార్థం నూతన బస్సు సర్వీస్‌ను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనగెలుపులో కీలకపాత్ర పోషించిన యల్లాయపాళెం గ్రామ వాసులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.గత తొమ్మిదేళ్లుగా యల్లాయపాళెం గ్రామం నుంచిఆర్టిసి బస్సు సౌకర్యం లేదన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. దాంతో గ్రామస్థులుముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఆటోల్లోప్రయాణం చేయాల్సిన దుస్థితి వచ్చిందని చెప్పారు.ఈసమస్యలకు పరిష్కారంగా ప్రజల సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసును ప్రారంభించినట్లు వివరించారు. మహిళల అభ్యుదయానికి పెద్దపీటవేసే మనముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్న తరుణంలో గ్రామంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుఉపయోగపడు తుం దన్నారు. ఈ నెల 14 శనివారం నిరుద్యోగ యువత కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి సహకారంతో కనుపర్తి పాడులోని విపిఆర్ కన్వెన్షన్‌లో జాబ్

2

పోలీసు సిబ్బంది సమస్యలపై గ్రీవెన్సడే -యస్పిజి.కృష్ణకాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లా పోలీస్సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో "పోలీస్వెల్ఫేర్డే"ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న బి36 మంది పోలీసులువారి యొక్క సమస్యల గురించి(ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు) జిల్లాఎస్పీకిస్వయంగావిన్నవించుకున్నారు.ఎస్పీవారిసమస్యలను కూలంకుషంగా విని, వారి సమస్యలకు తగినపరిష్కారం చూపుతాననిసిబ్బందికి భరోసా కల్పించారు. ఆయాఫిర్యాదులపై జిల్లాపోలీస్కార్యాలయఅధికారులతోమాట్లాడి,సమస్యలనుత్వరితగతినపరిష్కరించాలనిఆదేశించారు.సిబ్బంది సంక్షేమంలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డేకార్య క్రమంలో సిబ్బంది వారి సమస్యలను తనకునిర్భయంగా తెలియజేసుకోవచ్చుని,సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రీవియన్స్ డేను ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు.సిబ్బంది సమస్యలపైగ్రీవియన్స్ డే ను నిర్వహించడంపై సిబ్బంది సంతోషం వ్యక్తం చేసి ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు.

ఎస్ఈఐఎల్ ఎనర్జీకి సిఐఐ జాతీయ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందిని అభినందించారు.ఈ ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును అందుకోవడం మాకు ఆనందంగా ఉంది. ఇది ఎనర్జీ మెనెజ్మెంట్, స్థిరత్వం కోసం మా కృషిని ధృవీకరిస్తుంది. కార్బన్ ఉద్గారాల తగ్గింపు కోసం మా సిబ్బంది నిబద్ధత, కార్యదీక్షతకు ఇది నిదర్శనం. వారి కృషి ఫలించింది. ఇంధన రంగంలో అగ్రగామిగా ఉన్నందుకు మేము గర్విస్తున్నామన్నారు. ఈ అవార్డు శక్తి నిర్వహణలో (ఎనర్జీ మేనేజ్మెంట్) నూతన ఆవిష్కరణలు, శ్రేష్ఠతను కొనసాగించడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుంది. పర్యావరణంపై సానుకూల ప్రభావం చూపే ప్రయత్నాలకు మేము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు.

ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మేళా నిర్వహిస్తున్నామన్నారు.జాబ్ మేళాలో కోవూరు నియో జకవర్గ యువతకే తొలిప్రాధాన్యత ఉంటుందనిచెప్పారు. యల్లా యపాళెం గ్రామంలో చదువుకుని ఉద్యోగాలు రాని యువకులు ఎవరైనా ఉంటే జాబ్ మేళాను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే పింక్ బస్ త్వరలోనే మీ మండలానికి వస్తుందన్నారు. మహిళలు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నాయ కులు విభేదాలువీడి గ్రామాభివృద్ధికిసహకరించాలనికోరారు. రాజకీయాలు ఎన్నికల వరకే అని, ప్రస్తుతం నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎం ముఖ్య నాయ కులు సీతారాం ఏచూరి మృతికినివాళులుఅర్పించారు. కార్యక్రమంలో కేతు వెంకటరమణారెడ్డి, ఏకొళ్ళు వంశీధర్ రెడ్డి, గరికిపాటి రాజేంద్ర, బొడుగు శ్రీనివాసులు, భూలోకం విజయ్ కుమార్, మదన్ మోహన్, బిజెపి నాయకులు మాల్యాద్రి, రామిరెడ్డి, జనసేన నేతలు పాల్గొన్నారు.

మా కాలనీలో దేవాలయం కడుతూ మమ్మల్ని రానివ్వకపోవడం అన్యాయం

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లీ

విశాలాంధ్ర -కావలి : ఎస్సి ఎస్టి కాలనీలో దేవాలయం కడుతూ మమ్మల్ని రానివ్వకపోవడం అన్యాయం అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి పేర్కొన్నారు. శుక్రవారం కావలి పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి ఆధ్వర్యంలో ఆర్డిఓ శీనానాయక్‌కు వినతిపత్రం అందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి మాట్లాడుతూ కావలి రూరల్ మండలం సిరిపురం, నారాయణ పురం మధ్య ఎస్సి కాలనీల పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో శ్రీకృష్ణదేవాలయాన్ని కడుతూ దళితులను, గిరిజనులను దేవాలయాల్లోకి రానివ్వం, నిర్మాణంలో భాగస్వామ్యం చేయము అని యాదవ కులస్థులు తెగేసి చెప్పడం అన్యాయం అన్నారు. ఎస్సి కాలనీలో 150 ఇళ్ళు, గిరిజనులు 100 ఇళ్ళ మధ్య ఉన్న ప్రభుత్వ స్థలంలో శ్రీకృష్ణదేవాయం కట్టడం సంతోషం అయినప్పటికి కాలనీ వాసులను రానివ్వం అని, భాగస్వామ్యం లేదని చెప్పడం అన్యాయం అన్నారు. కాబట్టి ప్రభుత్వ స్థలంలో కాలనీ పక్కన దేవాలయాన్ని నిర్మించి తమను రానివ్వం అంటే ఎట్టి పరిస్థితుల్లో సహించమని దేవాలయానికి చందాలు అందరం కలిసి వేస్తామని చెప్పినా తీసుకోవడం లేదన్నారు. మాకాలనీలో కట్టే దేవాలయానికి మాకు హక్కు లేకుండా చేస్తే సహించేది లేదని చెప్పారు. ఈవిషయమై ఆర్డిఓ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ భూమిలో దేవాలయం నిర్మించే సమయంలో తగాదాలు పడితే అనుమతులు ఇవ్వమని తెలిపారని చెప్పారు. ఈకార్యక్రమంలో పాలకిర్తి వెంకటరావు, రమేష్, ఆలూరి బ్రహ్మయ్య, రమేష్, తిరుపతయ్య, ఇంకా అనేక మంది దళితులు, గిరిజనులు పాల్గొన్నారు.

జలదంకి పిహెచ్‌సీని ఆకస్మిక పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల

విశాలాంధ్ర నెల్లూరు బ్యూరో. జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు, ఓ పి రిజిస్టర్ ను పరిశీలించి వైద్య సేవలు పొందిన వారికి ఫోన్ చేసి వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అనే విషయంపై ఆరా తీశారు. ల్యాబ్ టెక్నీషియన్ లేక ఇబ్బందులు పడుతున్నామని, డాక్టర్లు శ్రీనివాసులు, లక్ష్మి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై డిఎంహెచ్వో తో మాట్లాడి ల్యాబ్ టెక్నీషియన్ నియామకానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో ముందుండాలని డాక్టర్లకు సూచించడమే కాక, ఏమైనా సమస్యలు ఉంటే మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డికి కానీ తనకు కానీ తెలియజేయాలని, డాక్టర్లుగా మీకు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్లకు భరోసా ఇచ్చారు. జలదంకి ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించిన ఎమ్మెల్యే అక్కడ ఉన్న అపరిశుభ్ర వాతావరణాన్ని చూసి ఆర్టీసీ డిఎం ,పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ ఆవరణలో ఉన్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పులి గుంట మధుమోహన్ రెడ్డి, నాయకులు తల్లపనేని మధుసూదన్ నాయుడు, పూనూరు భాస్కర్ రెడ్డి, గంట అశోక్, ఏగూరి రఘు, మునగాల వెంకటేశ్వర్లు రెడ్డి,వడ్డే శ్రీనాథ్ రెడ్డి, నిమ్మకాయల మురళి, కూటమి పార్టీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిపాడులో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల కేంద్రమైన మర్రిపాడు లో గురుపూజోత్సవాన్ని స్థానిక ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రంగనాయకులు, ఉమామహేశ్వర రావులను,మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఎంపికైన ఓ.రాధాకృష్ణమూర్తి, వై.శ్రీనివాసులు, షేక్.షాహిన్ బేగం,బి.రాధాకృష్ణయ్య, ఎన్.రాజేశ్వరి, ఎన్.వెంకటేశ్వర్లు,కే.మరియమ్మ,ఐ.భాస్కర్ షేక్.షాజహాన్, పి.వెంకటేశ్వర్లు,పఠాన్ ఖాసిం రజ్వి,ఐ.వెంకటేశ్వర రెడ్డి,పి.శ్రీనివాసులు లను మర్రిపాడు మండల విద్యాశాఖ, సాహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి-1జ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైన వృత్తి అనీ,మంచి సమాజాన్ని నిర్మించడం ఉపాధ్యాయుడి వల్ల మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు.సాహెూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడచల నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే విద్యార్థికి జీవితాన్ని ఇచ్చేది ఉపాధ్యాయుడని,అన్ని వృత్తిలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యా అవార్డు గ్రహీతలు మండలంలోని ఉపాధ్యాయులందరికీ విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి,మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసులు,మర్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత,మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ హనుమంత రాజు,విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ,సాహెూ ఫౌండేషన్ సభ్యులు కర్యావుల రమణయ్య,పోలిరెడ్డిపల్లి,కంప సముద్రం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ,వెంకటేశ్వర్లు,ఎమ్మార్జీ రాజేంద్ర కుమార్, మండలంలోని అందరు ఉపాధ్యాయులు,వారి బంధు మిత్రులు, సీ.ఎం.ఆర్.టీ ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార ఆవశ్యకత పై కిశోర బాలికలకు అవగాహన

విశాలాంధ్ర నెల్లూరు బ్యూరో: పోషకాహార ఆవశ్య కతపై కిశోర బాలికలకు శుక్రవారం అంగన్వాడి ఆధ్వ ర్యంలో అవగాహన కార్య క్రమం జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగింది. పోషకాహారం తీసుకోవడం వలన కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని అంగ న్వాడి కార్యకర్తలు సూచించారు. జలదంకి పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, సిడిపిఓ పద్మజాకుమారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పద్మజ ,సరిత, ప్రమీల, సచివాలయాల మహిళా పోలీసులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతి తో ప్రశ్నించేగొంతు మూగపోయింది

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:దేశం గర్వించదగ్గ గొప్ప ప్రజా నాయకుడు సీతారాం ఏచూరి, ఆయన మరణంతో ప్రశ్నించే గొంతుక ను కోల్పోయాం. అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర అన్నారు.జె ఎన్ యు లో విద్యార్థి నాయకుడిగా మొదలై అంచలంచెలుగా అనేక పదవులను అలంకరించి కమ్యునిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవికే వన్నె తెచ్చిననాయకుడుసీతారాం.ఏచూరి.దేశానికి నష్టం కలిగించే ప్రభుత్వ నిర్ణయాలను అడ్డుకోవడంతోపాటువాటి పట్లప్రజలను చైతన్య పరచడం కోసంఅవిశ్రాంతంగాశ్రమించిన గొప్ప కమ్యూనిస్ట్ సీతారాం ఏచూరి.

అభివృద్ధి నిజమని నిరూపించేందుకు మేము సిద్ధం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : చీమల వెంకట రాజాను చర్చలకు పిలిచే స్థాయి మీకు ముఖ్యంగా రాయపాటి శ్రీను అయిన నీకు లేదు. నువ్వు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి మేమే ఎక్కువ. ఎస్సీ కాలనీలో కల్వర్టు కూల్చిన వారిని వదిలి కల్వర్టు నిర్మించిన వారిపై వ్యక్తిగత విమర్శలు చేయుటకు మీకు ఏమాత్రం సిగ్గు అనిపించడం లేదా . నువ్వు ఎస్సీ మాదిగల పక్షమా? లేక కల్వర్టు కూల్చిన అగ్రవ ర్ణాల పక్షమా? ఎస్సీ కాలనీలో అనేక అభివృద్ధి కార్యక్రమలను జరుగుటకు సహకరించిన వ్యక్తిపై మీ స్థాయికి మించి విమర్శించడం సమంజసం కాదు. వైసీపీ నాయకులు చీమల వెంకట రాజా 1994 నుంచి కాలనీలో జరిగిన అభివృద్ధి అంతా తానే చేసినట్లుగా ఎక్కడా చెప్పలేదు. 1994 టిడిపి ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు శాంక్షన్ చేయించిన మాట నిజమే. కాదని ఎవరు చెప్పలేదు. మన ఎస్సీ కాలనీ అదృష్టం కొలది ఆ రోజుల్లో కుల పెద్ద దావీదు ఉండడం వలన మీరు చెప్పిన కొన్ని అభివృద్ధి కార్యక్రమములు జరిగినవి. దానిని ఎవరూ కాదనట్లేదు. ఇప్పుడు కల్వర్టు కూల్చిన వారి గురించి నువ్వు పన్నెత్తి మాట్లాడకపోవటమే మాకు ఆశ్చర్యం వేస్తుంది. 1994లో ఏర్పడినప్పుడు చీమల వెంకట రాజాయే కాదు నువ్వు కూడా లేవు అని మర్చిపోకు. 2012 కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి మంత్రివర్యులు మహీధర రెడ్డి ఆధ్వర్యంలో అప్పటి కాంగ్రెస్ నాయకుడు ఇప్పటి మీ టిడిపి నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు మన కాలనీలో సిసి రోడ్లు నిర్మించిన సంగతిని ఆయన నిర్మించిన ప్రారంభోత్సవ శిలాఫలకమును నువ్వు ధ్వంసం చేసింది ఎవ్వరూ మర్చిపోలేదు . దానిని ప్రశ్నించిన అల్లం వెంకటేశ్వర్లు పై %ూజ,ూ% యాక్ట్ తప్పుడు కేసు పెట్టి బ్లాక్ మెయిల్ చేసింది నిజం కాదా. సిద్దవరపు కొమరమ్మ స్థలమును నీవు నీ బంధువైన డొక్కా కమలమ్మ ఆక్రమిస్తే దానినే కదా మేము అడ్డుకున్నది. ఎలక్షన్ సమయంలో నీవు టిడిపి వైపు తిరుగుతూ రహస్యంగా వైసీపీకి ఓట్లు వేయిస్తానని వైసీపీ నాయకులు దగ్గర లక్ష రూపాయలు తీసుకుని,ఓట్లు వేయించకుండా వాళ్లను మోసం చేస్తే తిరిగి వాళ్లు నీ దగ్గర డబ్బులు వసూలు చేసింది నిజము కాదా?నువ్వు ఎస్సీ సెల్ అధ్యక్షుడు అని చెప్పుకుంటూ ఎస్సీ మాదిగలను మోసం చేస్తూ ఎస్సీ కాలనీ మహిళల దగ్గర గ్యాస్ సిలిండర్లు ఇప్పిస్తానని డబ్బులు దండుకున్నది నీకు గుర్తు లేదేమో మహిళలు ఎవరూ మర్చిపోలేదు . ఇంటి స్థలం ఇప్పిస్తానని కోట మల్లేష్ దగ్గర 10 వేలు తీసుకున్నది నిజము కాదా? ఈ విధంగా అనేకమంది దగ్గర డబ్బులు వసూలు చేసింది వాస్తవం.కాలనీ వాసులు మరుగుదొడ్లు సొంతంగా నిర్మించుకుంటే ప్రభుత్వం వారు ఇచ్చిన బిల్లులు నువ్వు స్వాహా చేసింది కూడా నిజము. గతంలో కాలనీలో ఎస్సీలందరూ కుల పెద్ద దావీదు ఆధ్వర్యంలో కలిసిమెలిసి ఉండేవాళ్ళము. గత 15 సంవత్సరాల నుండి నువ్వు కాలనీలో పెత్తనం చెలాయిస్తూ అనేక రకాలుగా మాదిగ కాలనీవాసులను ఇబ్బంది పెడుతున్నది వాస్తవం కాదా. అని ప్రశ్నించారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్‌ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
తిమ్మ సముద్రం చిన్న లక్ష్మయ్య (రుణగ్రహీత), తిమ్మసముద్రం లక్ష్మమ్మ (సహ రుణగ్రహీత) LP0000000085985	20-ఆగస్టు-24/ తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 14-ఆగస్టు-24 నాటికి రూ.1163023	కలిగిరి మండలం, కృష్ణారెడ్డి పాలెం గ్రామ పంచాయతీ, చిన్న అన్నలూరు మజార్ నరసారెడ్డి పాలెం, గ్రామ సర్వే నం.826/2, అసెస్‌మెంట్ నం.435, కలిగిరి, కలిగిరి మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524224, 200 చదరపు గజాల విస్తీర్ణం. హద్దులు: ఉత్తరం: మెయిన్ రోడ్డు, దక్షిణం: వెంకటేశ్వర్లు ఇల్లు, తూర్పు: తిమ్మసముద్రం కోటి రత్నమ్మ ఇల్లు, పడమర: పంతంగి వెంకటేశ్వర్లు ఇల్లు.
కుడుముల రాధమ్మ (రుణగ్రహీత), కుడుముల శ్రీనివాసులు (సహ-రుణగ్రహీత) LP0000000035482 & LP0000000064603	24-ఆగస్టు-24/ తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 24-ఆగస్టు-24 నాటికి రూ.1557064/- & రూ.562063/-	సర్వే నం. 322-బి, అసెస్‌మెంట్ నం.581, పుడిపర్తి గ్రామం, జి.పి., వెంకటాచలం మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524321, 47.63 అంకణములు లేదా 381.04 చదరపు గజాల విస్తీర్ణం. హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఆలపాక మల్లికార్జున ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: కుడుముల బాబయ్య ఇల్లు.
పదిరి నాగేశ్వరరావు (రుణగ్రహీత), పదిరి ధనలక్ష్మి (సహ-రుణగ్రహీత) LP0000000031455	24-ఆగస్టు-24/ తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 24-ఆగస్టు-24 నాటికి రూ.1219077/-	నం.775/12, దగ్గరి డోర్‌నం.1/9, రామాలయం దగ్గర, కలిగిరి గ్రామం మరియు కలిగిరి మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-524224, 12 1/2 అంకణములు లేదా 100 చదరపు గజాల విస్తీర్ణం. హద్దులు: ఉత్తరం: బజార్,దక్షిణం: కందికట్ల పిచ్చయ్య ఇల్లు, తూర్పు:నూసుమ్ గోవిందయ్య ఇల్లు, పడమర: షేక్ ఖాసిం సాహెబ్ ఇల్లు

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/ గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 14.09.2024
ప్రదేశము: నెల్లూరు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

ముమ్మరంగా పోషక్ మహన్ మాసోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి అంగన్ వాడి కేంద్రాలలో గర్బవతులకు, బాలిం తలకు,పిల్లలు తల్లులకు పిల్లలు ఎదుగుదలకు పౌష్టికాహారం పై అవ గాహన కల్పించడం కోసం నిర్వహిస్తున్న పోషక్ మహన్ సిడిపిఓ సునంద పర్యవేక్షణలో జరిగే కార్యక్రమంలోవేపినాపి సెక్టార్ పరిధిలోని రేగడపల్లి అంగన్ వాడి కేంద్రంలో సూపర్ వైజర్ పి.సౌజన్యఅద్వా ర్యాన శుక్రవారం గర్భవతులకు, బాలింత లకు,కిశోరి బాలికల కు, మం చి పౌష్టి కాహారం కలిగిన ఆకు కూరలు,కాయగూరలు తీసుకోవాలన్నారు. అంగన్వాడిలో ఇచ్చె బాలమృతం, కోడి గుడ్లు ఇచ్చే ఆహారం పిల్లల ఎదుగుదలకు,తల్లుల అరోగ్య రక్షణకు అహారాన్ని తప్పనిసరిగా ఉపయోగించు కోవాలన్నారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు,పద్మావతి, అంకమ్మ, గాయత్రీ, మస్తానమ్మ, ఎంఎస్కె.అనిత, ఎఎన్ ఎం విజయలక్ష్మి,అశా ప్రభావతి పా ల్గొన్నారు. రాపూరు సేక్టర్ పరిధిలోని మల్లమ్మగుంట అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజర్ ధనమ్మఅద్వా ర్యాన గర్భవతులకు, బాలింతలకు, కిశోరి బాలికలకు పౌష్టికాహారం పై, భేటీ బచావో,భేటీ పడావో పై,విద్యా పై అవగాహన కల్పించారు.మంచి పౌష్టికాహారం తీసుకోడం వలన తల్లులకు అరోగ్య రక్షణ, పిల్లల ఎదుగుదలకు విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు,బాలింతలు,కిశోరి బాలికలు,అంగన్వాడి కార్యకర్త అమరావతి, హెల్పర్ ఆషా,ఎఎన్ఎం,అశాలు పాల్గొన్నారు. గోనుపల్లి సెక్టార్ పరిధిలోని పెనుబర్తి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ అద్వార్యాన జరిగిన పోషన్ మహన్ మాసోత్సవ కార్యక్రమంలో పౌష్టికాహారం పై, అవగాహన కల్పించారు. బాలింతలు, గర్భవతులు,కిశోరి బాలికలు,పిల్లల తల్లులు మంచి విలువగల పౌష్టికాహా రం తీసుకోవాలని దానివలన తల్లిబిడ్డలకు ఆరోగ్య సమస్యలు రాకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో అంగన్వాడి కార్యకర్తలు,ఎఎన్ఎం, అశాలు పాల్గొన్నారు.

పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలి: సూపర్వైజర్ పద్మజ

విశాలాంధ్ర- మనుబోలు: చిన్నతనం నుండే పిల్లలు పోస్టి కాహరం తీసుకోవాలని మడనూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ సూచించారు. మనుబోలు మండలంలోని కొమ్మలపూడి (ఎస్టి) కొమ్మలపూడి(హెచ్ డబ్ల్యు) అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోస్టి కాహర మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు ఈనెల ఒకటితేదీ నుంచి 30 తేదీ వరకు పోస్టికాహార మసోత్సవాలు నిర్వహించడం జరిగింది. పౌష్టిక లోపాలు వివరించేందుకు గర్భవతులు బాలింతులు పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు పోషక లోపాలు వ్యాధులపై ఆవగాహన కల్పించారు. అంగన్వాడి లో ఇచ్చే బాలామృతం కోడిగుడ్లు పిల్లలు ఎదుగుదలకు తల్లుల ఆరోగ్యం రక్షణకు ఆహారాన్ని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని పోస్టికాహారంపై అవగాహన కల్పించారు. పోస్టికాహారం లోపం వల్ల వచ్చే రక్తహీనత నివారణకు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు: సంతోషమ్మ, సీతారావమ్మ, ఆయాలు, అమరావతి, పద్మ గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలకు పోతుల పరామర్శ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి తండ్రి కంద్రా సోమ్మయ్య నిన్న సాయంత్రం మరణించారు. ఈ విషయం తెలుసు కున్న కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు చుట్టుగుంట గ్రామంలోని వారి నివాసంలో వాళ్ళు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసారు. పోతుల వెంట దివి మాధవరావు, కంద్రా హరిబాబు, బెజవాడ ప్రసాద్ కంద్రా మాలకొండయ్య, నల్లూరి వీర రాఘవలు,కంద్రా యువరత్న చౌదరి తదితరులు ఉన్నారు.చల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు పోతుల పరామర్శించారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు తల్లి చల్లా లక్ష్మమ్మ నిన్న మరణించగా విషయం తెలుసు కున్న కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు ఓగురు గ్రామంలోని వారి నివాసంలో వాళ్ళు కుటుంబ సభ్యులుకు సానుభూతి తెలియజేసారు. వారితో పాటు మంగ పాటి మోహన్, చల్లా మాధవరావు,బెజవాడ ప్రసాద్, మద్రిపూడి కొండలరావు,కంద్రా యువరత్న చౌదరి తదితరులు ఉన్నారు.

విట్స్ రజతోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -కావలి : కావలి పట్టణంలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రజతోత్సవ వేడుకలను ఆర్డిఓ వీక్య శీనా నాయక్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు శుక్రవారం ఈ వేడుకల్లో భాగంగా క్రీడోత్సవాన్ని చేపట్టారు ఈ సందర్భంగా క్రీడాజ్యోతిని ఆయన విద్యార్థులకు అందజేశారు కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు దొడ్ల వినయ కుమార్ రెడ్డి

వరద బాధితులకు ముమ్మర సేవలు

విశాలాంధ్ర -కావలి : దాతల సహకారంతో సంయుక్త సేవా సంస్థ వరదలతో ఎంతో నష్టపోయిన విజయవాడ వరద బాధితులకు దాతల సహకారంతో మూడవ సారి విజయవాడలోని కండ్రిగ,తరిగోపల దగ్గర తెన్నేరు ప్రాంత వరద బాధితులకు సంయుక్త సేవా సంస్థ ద్వారా సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో 400 దుప్పట్లు,5 బస్తాల వాటర్ ప్యాకెట్లు,300 ప్యాకెట్లు కందిపప్పు, 15 బియ్యం బస్తాలు, 36 టవల్స్,24 సిల్వర్ వాటర్ బాటిల్స్, 50 బ్రెడ్ ప్యాకెట్స్,10 చీరలు,100 పాల ప్యాకెట్లు, 20చొక్కాలు, 20ప్యాంట్స్, 20గౌన్లు, 30 డ్రెస్ టాప్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కానిస్టేబుల్ షేక్.మూసా కరిముల్లా,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, నిర్మల,షేక్ మహబూబ్ బాషా,జానీ బేగం,రిజ్వాన,మువ్వల.కళ్యాణ్ పాల్గొని వరద బాధితులకు సేవలందించడం జరిగింది.అతిథి కానిస్టేబుల్ షక్.మూసా కరిముల్లా మాట్లాడుతూ కావలి పట్టణం నుంచి విజయవాడకు వచ్చి వరద బాధితులకు అండగా నిలిచిన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆటో డ్రైవర్ సురేంద్రను, సురేంద్ర ద్వారా సహకారం అందించిన దాతలను అభినందించారు.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా మూడవ సారి వరద బాధితులకు సేవలందించడం సంతోషంగా ఉందని తెలిపారు.అడిగిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన దాతలు పాదర్త నాగరాజుకు,వారి మిత్రులందరికీ,కిరాణా మర్చంట్ అసోసియేషన్ సభ్యులకు,వాసవి క్లబ్ లెజెండ్స్ సభ్యులకు,వాసవి క్లబ్ సెవెన్ లైన్స్ సభ్యులకు,ఆర్ముగం. రామమూర్తి, జ్యోతి, సుజాత,కళ్యాణి, సీతాలక్ష్మి, డాక్టర్ డి కిశోర్, చంద్రశేఖర్, రాజ్యలక్ష్మి శిల్ప యజమాని యిలింద్ర.రంతుబాబు,ఆళపాటి.రాధా క్రిష్ణ,శారద బాశిరాజు,వెంకట కళ్యాణ్ చక్రవర్తి రాజు, డాక్టర్ రాఘవేంద్ర రాజు ధన్యవాదాలు తెలిపారు. దాతలు సహకరిస్తే మరో సారి సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.తనను అన్ని విషయాల్లో ప్రోత్సాహించి తమ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు రూరల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాచవరంలో పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ డి జువేరియా భాను ఆధ్వర్యంలో సెప్టెంబరు పదిహేడవ తేదీన జరగబోవు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి సిబ్బందికి సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని ప్రతి సచివాలయ పరిధిలో గల సంవత్సరం నుండి 19 సంవత్సరంలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400ఎంజి నులిపురుగుల మాత్రలు తప్పనిసరిగా వేయాలని, ఈ మాత్రల పంపిణీ అన్ని అంగనవాడి , ప్రాథమిక పాఠశాలలు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఉచితంగా ఇవ్వాలని తెలిపారు. నులిపురుగుల సోకిన పిల్లలు, కిశోర బాలలు వివిధ రకములైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. ముఖ్యంగా రక్తహీనత, పోషకాహార లోపం , ఆకలి మందగించడం , కడుపునొప్పి వికారం వంటివి ఎదుర్కొనవలసి వస్తుంది. అంగన్వాడి స్కూలుకు, పాఠశాలలకు,కళాశాలలకు వెళ్లని వారందరిని గుర్తించి వంద శాతం పూర్తి చేయాలని చెప్పారు. మిగిలిన వారిని మాప్ అప్ డే రోజు 25వ తేదీన వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్ బి వరలక్ష్మి , హెల్త్ సూపర్వైజర్లు యం. శ్రీనివాసరావు, ఎన్వి సుశీల పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల మధ్యాహ్న బోజనానికి ప్రోత్సహం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు గత విద్యా సంవత్సరం నుండి ఉచిత మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనానికి రాపూరు మండల తెలుగు దేశం పార్టీ అద్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి రూ.10.600 నిత్యావసర సరుకులకు అందజేశారు. అదె విదంగా గరిక పాటి కిరణ్ కుమార్ మసూర బియ్యం బస్తాలు ఉదారంగా అందజేశారు. సహాయం చేయాలన్న తపనవున్నందున విద్యార్థులకు ఉచిత భోజనం ఏర్పాటు చేసిన దాతృత్వానికి ప్రిన్స్ పాల్ డాక్టర్ వి.హనుమంతరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

పౌష్టికాహార పెరటి తోటలతో బోలెడు ప్రయోజనాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పాఠశాలల పరిసరాల్లో పౌష్టికాహార పెరటి తోటలతో బోలెడు ప్రయోజనాలని కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డా. బి. నీహారిక తెలియజేశారు. కందుకూరు మండలం, కేంద్రీయ విద్యాలయం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సంపూర్ణ అభివృద్ధి కోసం సమతుల్య ఆహారం, తాజా పండ్లు, కూరగాయలు తినడం, ప్రాముఖ్యత, వాటి పోషక విలువలపై అవగాహన కలిగించారు.విద్యార్థులకు ఆహార, పోషకాహార భద్రతను బలోపేతం చేసే మెళకువలు తెలియజేశారు. పౌష్టికాహార పెరటి తోటల వలన స్థానికంగా పండించే తాజా పండ్లు, కూరగాయలు ఎల్లపుడూ అందుబాటులో ఉంటాయన్నారు. పిల్లలలో పర్యావరణ సంరక్షణ కొరకు మొక్కల పెంపకం మీద ఆసక్తి కలుగుతుందన్నారు. పిల్లల మానసిక ఆరోగ్యం కొరకు ఆటలతో పాటు పెరటి తోటల పెంపకం కూడా సాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

అరుణాచలం గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సు -డిఎం అనిల్ కుమార్

విశాలాంధ్ర-రాపూరు: పౌర్ణమి సందర్భంగా అరుణాచల క్షేత్రంలో గిరి ప్రదక్షిణ వెళ్లే భక్తులకు రాపూరు డిపో నుచి ప్రత్యే బస్సులు నడుపుతున్నట్లు మేనేజర్ వై అనిల్ కుమార్ తెలిపారు. రాపూరు డిపోనుండి 18వ తేది పౌర్ణమి సందర్భంగా 17వ తేది మంగళవారం ఉదయం 9 గంటలకు పొదలకూరు నుండి బస్సు బయలు దెరి రాపూరు,డక్కిలి మీదుగా అరుణాచలం వరకు సిరిపురం గోల్డెన్ టెం పుల్ మీదుగా స్పేషల్ టూర్ ప్యాకేజీ ద్వారా సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేశామన్నారు.కలువాయి, పొదలకూరు, రాపూరు, డక్కిలి ప్రజలు డబ్ల్యూ,డబ్ల్యూ,డబ్ల్యూ,ఏపి ఎస్ఆర్ టిసి ఓఎన్ఎల్ఐఎన్ ఇ.ఐఎన్లో తమ ప్రాంతం నుండి అరుణాచలం వరకు 94206 సర్వీస్ నెంబరులో రాను పోను టికెట్ ధర రూ.1300తో తమ టికెట్స్ రిజర్వేషన్ చేసుకోగలరు. వివరాలకు ఫోన్ నెం :7205593111, 738 288645 1, 6303036216. సంప్రదించాలన్నారు.

18వతేది వరకు పవిత్రోత్సవాలు :సాగర్ బాబు

విశాలాంధ్ర-రాపూరు: మండలంలో వెలసి యున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో పవిత్రోత్సవాల సందర్భంగా ఈ నెల 15 వ తేది ఆదివారం నుండి 18వ తేది బుధవారం భాద్రపదం పూర్ణిమ బుధవారం వరకు శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామికి పవిత్రోత్సవాలు త్రయహ్నికంగా నిర్వహించబడును. కావున భక్తులు శ్రీవార్లకు జరుగు పవిత్రోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీవార్ల కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ ఉపకమీషనర్, కార్యనిర్వ హకాధికారి కె.విజయ సాగర్ బాబు తెలిపారు.

నేడు పాఠశాలలు నిర్వహించండి

విశాలాంధ్ర-ఉదయగిరి : మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు శనివారం యధావిధిగా పనిచేస్తాయని స్థానిక మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు గతంలో తుఫాను కారణంగా ఇచ్చిన సెలవు బదులు శనివారం యధావిధిగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను నిర్వహించాలని కోరారు.

ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో సైన్స్ లాంచర్ 1

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు 11వ డివిజన్ సరస్వతీ నగర్ లోని పాఠశాలలో శుక్రవారం సైన్స్ లాంచర్ వన్ వైజ్ఞానిక ప్రద`ర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 300 రకాల నమూ నాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఎండి వేణు, సీఈవో ప్రమీల, జిఎం మహదేవ్, ఈడి బాలు, డీజీఎం శ్రీని వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓవెల్ విద్యాసంస్థల సీఎం డి వేణు మాట్లాడుతూ సైన్స్ లేని ప్రపంచాన్ని ఊహించలేమని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ శర్మ, హైస్కూల్ ఇంచార్జ్ మల్లి కార్జున, ప్రైమరీ ఇంచార్జ్ రమాదేవి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుప్రజ, ఎంజీఎం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య బీమా.. వయోవృద్ధులకు ధీమా

- జిల్లాలో 70 వేల మందికి లబ్ధి

విశాలాంధ్ర - కొండాపురం : కేంద్రం ఆరోగ్యానికి పెద్దపీట వేసే దిశగా చర్యలు చేపట్టింది. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 70 ఏళ్లు, ఆ పైబడిన వయోవృద్ధులకు వైద్య చికిత్స కొరకు ఏడాదికి రూ. 5లక్షలు బీమా కల్పించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 6 కోట్ల మందికి లబ్ధి చేకూరనుంది. జిల్లాలో సుమారు 70 వేల మందికి ఈ ప్రయోజనం అందనుంది. 2018 నుంచి ఆయుష్మాన్ భారత్ - ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం అమలవుతుంది. ఇప్పటివరకు ఈ పథకం కింద పేదలకే లబ్ధి చేకూరేది. ఇకనుంచి పేద, ధనిక అనే భేదం లేకుండా 70 ఏళ్ళు పైబడిన అందరికీ వర్తింపజేస్తారు. 2018 నుంచి ఈ పథకం అమలవుతున్నా ప్రజల్లో స్పష్టమైన అవగాహన లేదు. ఎవరు అర్హులు, దరఖాస్తు ఎలా చేయాలి, ఏ ఏ ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం అందిస్తారు అనే విషయాలపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు.

వారాహి అమ్మవారి విశిష్టత తెలియజేసేందుకు మహారథయాత్ర

-తిరుపతిలో 22న ప్రారంభం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : భక్తులకు శ్రీ వారాహి అమ్మ వారి పై ఉన్న అపోహలు తొలగించి, విశిష్టత తెలియజేసేందుకు, శ్రీ వారాహి మహా రథయాత్ర ఈనెల 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు, శ్రీ ఆదివారాహి శక్తి టెంపుల్ ట్రస్ట్ ఉపాసకులు శ్రీ మహారుద్ర స్వామి తెలిపారు. స్థానిక జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 22వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మహా రథయాత్ర నిర్వహించనున్నామని తెలిపారు. తొలిరోజు తిరుపతి పట్టణంలో ప్రారంభమై నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, అనకాపల్లి వరకు మహా రథయాత్ర కొనసాగ నున్నట్లు తెలిపారు. తిరుపతి మహానగరంలో జీవలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో యాత్ర ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమవుతుందని అన్నారు. యాత్ర కొనసాగుతున్న సమయంలో భక్తులను భాగస్వామి చేస్తూ బిల్వ, మారేడు, యాప, జిమ్మీ తదితర మొక్కలను నాటుతూ, భక్తులకు ఉచితంగా అందిస్తూ, నాటిస్తూ, విశిష్ట తెలియజేస్తూ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. యాత్ర జరుగుతున్న సమయంలో సాయంత్రం అయిన ప్రాంతంలో వారాహి మహా యాగం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కొనసాగిస్తామని తెలిపారు. వారాహి యాత్రలో పాల్గొని సేవ చేయాలనుకునే భక్తులు వివరాల కోసం 9492247456ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు నిఖిలేష్ నాయుడు, సుధారాణి, మణి సుధారాణి పాల్గొన్నారు.

శరన్నవరాత్రి మహోత్సవాలకు స్తంభప్రతిష్ట

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 50వ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ సందర్భంగా శుక్రవారం ఉదయం స్తంభప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి జె వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ దసరా బ్రహోత్సవాలు సంబంధించి అక్టోంబరు 3 నుండి 12వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈనెల 20 తారీకు నుంచి మాలధారణ కార్యక్రమం జరుగుతుందని భక్తులు దేవస్థానం కొచ్చి మాలాధారన వేసుకోవచ్చు. 11న ఇరుముడి కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలన్నీ రూరల్ ఎమ్మెల్యేకోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిఆధ్వర్యంలో పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు. అలయ ప్రధాన అర్చకుడుచే భక్తులకు మాలధారణ చేవడతారని పత్రికా ముఖంగా తెలియజేశారు. పై కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే సతీమణి విజితమ్మ, వ్యవస్థాపక ధర్మకర్త రత్నం జయరాం, మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, తెలుగు మహిళా నాయకులు అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురండి : ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర నెల్లూరు బ్యూరో : ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు కమ్మవారిపాలెం నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. గురువారం రాత్రి ఎమ్మెల్యే కమ్మవారిపాలెంలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత మొట్టమొదటి సారిగా కాకర్ల జలదంకి మండలం లోని కమ్మవారి పాలెంలో పర్యటించారు. స్థానిక నాయకులు కరియావుల అప్పలనాయుడు ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు పులుగుంట మధుమోహన్ రెడ్డి ,స్థానిక నేతలు కాకర్లకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి తమ నేతను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ మండల అభివృద్ధికి మీడియా తన వంతు పాత్ర పోషించాలన్నారు. విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, మండలంలో కల్పించాల్సిన మౌలిక వసతులపై విలేకరుల నుంచి సమాచారం తీసుకున్నారు. అభివృద్ధి విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి వెంకటరమణయ్య, టిడిపి నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, వంటేరు జయచంద్రారెడ్డి, తల్లపనేని మధుసూదన్ నాయుడు, మునగాల వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుమలరెడ్డి, గంటా అశోక్, ఏగూరి రఘు, మందపల్లి మాల్యాద్రి, పరిమి ప్రతాప్, కాసు చెంచు నాయుడు, బిజెపి నాయకులు వడ్డే శ్రీనాథ్ రెడ్డి, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, ఆయా పార్టీల కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆదిత్య విద్యాసంస్థలచే వరద బాధితులకు సహాయం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆదిత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ వరద బాధితుల సహాయార్థం వారిని ఆదుకొనుటకు ఆదిత్య విద్యాసంస్థల తరపున వారికి బియ్యం, పప్పులు, నూనె, బట్టలు ఇతర నిత్యవసర సామగ్రిని ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయభాస్కరరావుకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో విక్రమసింహపురి యూనివర్సిటీ రిజిస్ట్రార్ సునీత ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉదయశంకర్, సుబ్బారెడ్డి ఆదిత్యడిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ డి. పుల్లయ్య ,సీ.ఈ.వో శ్రీనివాసరావు ,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంకయ్య, వర్మ,శివ,యశ్వంత్ సాయి స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాలు రాక, దిగుబడి లేక మినుము రైతు కంట కన్నీరు

విశాలాంధ్ర -ఉదయగిరి : మెట్ట ప్రాంతమైన స్థానిక మండలంలో మినుము రైతులు తీవ్ర వర్షాభావ పరిస్థితులలో ఆరు తడి పంటలైన మినుము పంటను రైతులు విరివిగా సాగు చేశారు. వర్షాలు లేక పంట ఎండు దశకు చేరుకుంది పంట కోత దశలో నీరు లేక తెగుళ్లు సోకి ఎన్ని పురుగు మందులు వాడిన ఫలితం లేకపోవడంతో రైతు కంటనీరు కార్చే పరిస్థితి ఏర్పడింది చేతికొచ్చిన అరా-కొర పంట నూర్పిడి చేసినప్పటికీ ఆశించిన మేర దిగుబడి లేక చేసిన అప్పులు తీరుతాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు వచ్చిన కొద్ది పంటను అమ్ముకోవాలంటే గిట్టుబాటు ధర లేక రైతులు గగ్గోలు పెడుతున్నారు సంబంధిత అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

మాలకొండ హుండీ ఆదాయం రూ. 1,11,59,854

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో కొలువుదీరిన శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ 12 వారముల 37 హుండీలను శుక్రవారం లెక్కించారు. వివిఎల్ రవీంద్రనాథ్ ప్రథమ శ్రేణి కార్యనిర్వహణ అధికారి పర్యవేక్షణలో హుండీలు లెక్కించారు. యుఎస్ఎ డాలర్లు 175 ఆస్ట్రేలియా డాలర్లు 100 డాలర్లు కువైట్ డైమండ్స 2 100 బంగారం 280 గ్రాములు వెండి కేజీ 634 గ్రాములు వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ ఆలయ ఉప కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలియజేశారు.

విఎస్యూలో లేటరల్ ఎంట్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: విక్రమసింహపురి విశ్వవిద్యాలయం 2024-25విద్యా సంవత్సరానికి పీజీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేసింది. యూజీ నాలుగు సంవత్సరాల హనర్స్ లేదా నాలుగు సంవత్సరాల హనర్స్ విత్ రిసర్చ్ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులు పీజీ రెండవ సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ ద్వారా చేరడానికి అర్హులని విశ్వవిద్యాలయ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రకటించారు. అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ జిరాక్స్ కాపీలను తీసుకుని, విశ్వవిద్యాలయఅడ్మిషన్స్‌కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. దరఖాస్తులు సెప్టెంబర్14నుండి 20 జరుగును.అని అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ హనుమారెడ్డి, సహాయ డైరెక్టర్ డాక్టర్ ఎస్.బి. సాయినాథ్ పేర్కొన్నారు.

రామన్న చెరువును పరిశీలించిన సబ్ కలెక్టర్ శ్రీపూజ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : వలేటివారిపాలెం ఆక్రమణకు గురైన రామన్న చెరువును శుక్రవారం కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ పరిశీలించారు. ఓలేటివారిపాలెం మండలం తాసిల్దారుకు రికార్డులు పరిశీలించారు. ఆక్రమణ దారులకు నోటీసులు ఇచ్చి తొలగించమని ఆదేశాలు జారీ చేశారు. మండల సర్వేయర్ శ్రీనివాసరావు సచివాలయం సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆనం ప్రకటనపై మత్స్యకారుల హర్షం

విశాలాంధ్ర -అనంతసాగరం : మండల కేంద్రమైన అనంతసాగరంలోని సొసైటీ చెరువు గత కొన్ని నెలలుగా సమస్యల వలయంలో ఉండటంతో స్థానిక తెలుగుదేశం నేతలు కేతా శ్రీనివాసులు రెడ్డి, చల్లా శివారెడ్డి, మాకిరెడ్డి జనార్దన్ రెడ్డి, బత్రెడ్డి జగన్మోహన్ రెడ్డి,కొమ్మి తిరుపతి నాయుడు లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆనం రామనారాయణరెడ్డి పూర్వపరాలను పరిశీలించి మృత్య శాఖ జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. సొసైటీలో ఉన్న కమిటీ సభ్యులు మాత్రమే చెరువులో చేపలు వేటను సాగించాలని తీర్మానించడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ మెంబర్లు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి చెరువులో చేపల వేట లేక, తమ కుటుంబాలను పోషించుకోలేక నానా ఇబ్బందులు పడ్డామని తెలిపారు. కేత శ్రీనివాసులు రెడ్డి, శివారెడ్డి, మాకిరెడ్డి జనార్దన్ రెడ్డి, కొమ్మి తిరుపతి నాయుడు, బత్రెడ్డి జగన్మోహన్ రెడ్డి చొరవతో సమస్యను మంత్రి ఆనం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారని కృతజ్ఞతలు తెలిపారు మంత్రి కార్యాలయం నుంచి అనంతసాగరం పోలీస్ స్టేషన్ కి, మృత్యు శాఖ సిబ్బందికి చెరువులో చేపలు పట్టేందుకు కమిటీ మెంబర్లకు అనుమతి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. దీనికి తమక సహకరించినందుకుగాను అనంతసాగరం ఎస్సై సూర్యప్రకాష్ రెడ్డికి చెరువు సొసైటీ సభ్యులు పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు వలి, ఇబ్రహీం, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.